విషయము నంబరు:- 40

రి.క నం.5248/86, పాచ్-1,

విషయము:- మధురవాడ గ్రామములో గల సర్వే నం.150,151,153,154,156,158 భూమి గల శ్రీ జి.హనుమంతరావు లేఔటు ఆమోదము గురించి - ధరఖాస్తు దాఖలు చేసిరి.

- - - - -

శ్రీ జి హనుమంతరావు మధురవాడలో గల సర్వే నం.150,151,153,154,156,మరియు 158 భాగములలో గల భూమియందు అనధికార లేఔటును వేసి యున్నారు. అందువలన పై ఆసామికి అనధికార కట్టడ నోటీసు ఇచ్చుట జరిగినది. పై అనధికార నోటీసునకు పై ఆసామి, మధురవాడ గ్రామ పంచాయితీవారు 1986 సంవత్సరములో లేఔటు ఆమోదించిరి అని తెలిపియున్నారు. పై ఆసామి రూ.25,000/- లు డెవలప్‌మెంటు చార్జిలుగా చెల్లించి యున్నారు.

నగరాభివృద్ధి సంస్థ మధురవాడలో గల భూములును, భూ అధిగ్రహణము చేయవలెనని ప్రతిపాదన చేసి యున్నారు. పిమ్మట పై గ్రామములోని భూములను ఉపసంహరించుకొనుట జరిగినది. భూ అధిగ్రహణ రెవెన్యూ సంఘమువారు మధురవాడ గ్రామములో గల ఎ.304.51 సెంట్లు సేటిలైట్ టౌనుషిప్ కొరకు భూములను అధిగ్రహణము చేయవలెనని నిర్ణయం తీసుకొన్నారు. పై తెలిపిన సర్వే నం.లోని భూములు, సేటిలైట్ టౌనుషిప్ కొరకు భూ అధిగ్రహణ చేయువాటిలో కలిసియుండలేదు. మధురవాడలో సెటిలైట్ టౌను షిప్‌కు కావలసిన భూములును భూ అధిగ్రహణములో ఉంచి, మిగతా భూములును ఉపసంహరించుకొనవలెనని, ప్రభుత్వమువారికి లేఖ వ్రాయుట జరిగినది. నగరాభివృద్ధి సంస్థ తెలిపిన భూ ఉపసంహరణలు అన్నియూ, నిరాకరించినట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వు నగరాభివృద్ధి సంస్థకు వచ్చి యున్నది మరియు నగరాభివృద్ధి సంస్థ ఆ భూములను రినోటిఫై చేయుటకు తగు చర్య తీసుకొనుచున్నది. అందువలన పై ఆసామి లేఔటు ధరఖాస్తును ఈ ఆఫీసు లేఖ తే 18-2-87దీలో తిరస్కరించుట జరిగినది.

శ్రీ జి.హనుమంతరావు, (జి.పి.ఏ.హోల్డరు) లేఔటు ధరఖాస్తును తిరస్కరించు కారణముచే మధురవాడ గ్రామములో పై తెలిపిన సర్వే నం. భూమియందు లేఔటు ఆమోదము చేయవలెనని, హైకోర్టు లో రిట్ పిటిషను (రిట్ పిటిషను నం.3630/87) దాఖలు చేసి యున్నారు. హైకోర్టు వారు రిట్ పిటిషను విసిలేనియస్ పిటిషను నం.4819/87, తే 23-4-87దీలో ఉత్తర్వులు ప్రకారం పై ఆసామి లేఔటు ధరఖాస్తును, శ్రీ ఎమ్.సుబ్బారావుగారి లేఔటును ఏవిధముగా ఆమోదించితిరో, అదే విధముగా పై ఆసామి లేఔటును కూడా రెండు నెలల లోపల ఆమోదము ఇవ్వవలెననితెలియ పరిచియున్నారు. పై ఉత్తర్వులు తే 2-5-87దీలో ఈ ఆఫీసుకు వచ్చి యున్నవి.

మధురవాడ గ్రామ పంచాయితీవారు ఆమోదము తెలిపిన ప్లానులో అఫిడవిట్‌లో పేర్కొను జి.పి. హోల్డరు సుమారు 100 ప్లాట్లు వరకు స్కూలు టీచర్లకు అమ్మివేయడ మైనది. పై పంచాయితీ ఆమోదము పొందిన లేఔటుకు అవసరమగు వెడల్పు రోడ్లు మరియు కావలసిన ఖాళీ స్థలము లేవు.

పై పంచాయితీవారి యిచ్చిన లేఔటును ముఖ్యమైన [illegible] మరియు 60 అడుగుల రోడ్లు గుర్తిస్తూ, మరియు లేఔటులో అమ్మబడి యున్న ప్లాట్లకు అనుగుణంగా ఖాళీ స్థలము 5.78 శాతము సూచించుతూ, పంచాయితీ ప్లానును పూర్తిగా మారు చేయడ మయినది.

... 2వ పేజి

పై గ్రామ పంచాయితీ లేఅవుటులోని ముఖ్యమైన రోడ్లను, మరియు ఖాళీ స్థలము ఎంత వరకు ఉంచగలమో వీలైనంతవరకు ఉంచుతూ పై తెలిపిన లేఅవుటును రెగ్యులరైజేషను చేస్తూ ప్రతిపాదన చేయడమైనది. లేఅవుటులో 10 శాతము ఖాళీ స్థలమును చూపవలెను. కాని, ఈ లేఅవుటులో 10 శాతము కన్న తక్కువగా ఉన్నది, దీనికి బదులుగా మిగతా భూమి, మార్కెటు రేటును పై ఆసామి నుండి వసూలు చేయుదుము. పై ఆసామి మిగతా చెల్లించవలసిన డవలప్‌మెంటు చార్జీలు చెల్లించ వలసి యున్నది.

ఈ లేఅవుటు ముఖ్యాంశము యీదిగువ తెలిపిన విధముగా నున్నది.

| | | |
|---|---|---|
| మొత్తం లేఅవుటు ఏరియా | ఎ. 31.98 సెంట్లు | |
| ప్లాట్లు, కాబడ్లు ఏరియా | 20.40 | 63.80 శాతము |
| ఖాళీ స్థలము | 1.85 | 5.78 " |
| రోడ్లు ఏరియా | 9.73 | 30.42 " |
| | 31.98 | 100.00 శాతము |

పై లేఅవుటును మామూలు షరతులకు లోబడి, రెగ్యులరైజేషను చేయు నిమిత్తం, పై విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందు నిర్ణయమునకై వుంచడమైనది.

- - - - -

40.

40 కోర్టులో దాఖలు చేసిన అపీలుపై ఆదేశములు వచ్చిన తదుపరి పరిశీలించి చర్య తీసుకొనవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని కోరుతూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు